## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జనగామ చౌరస్తా, జనవరి 24 : రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం జనగామ ఆర్టీసీ డిపోలో 'డ్రైవర్స్ డే'ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీటీవో హాజరై మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్లు మాట్లాడవద్దన్నారు. బస్సులను నిర్ణీత వేగంలో మాత్రమే నడపాలని సూచించారు. అనంతరం 27 ఏళ్లకుపైగా యాక్సిడెంట్ ఫ్రీ రికార్డు కలిగిన ముగ్గురు బస్ డ్రైవర్లు పీ గురవయ్య, ఏ కిషన్, బీ శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్ స్వాతి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

సింగరాజుపల్లిలో పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల, జనవరి 24 : మండలంలో శుక్రవారం పర్యటించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పలు గ్రామాల్లో తిరిగి బాధిత కుటుంబాలను పరామర్శించారు. సింగరాజుపల్లిలో మాజీ ఎంపీటీసీ అన్నారపు స్వరూప అత్త మారమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి స్వరూపతో పాటు ఆమె భర్త యాదగిరిని ఎర్రబెల్లి పరామర్శించారు. అనంతరం మన్‌పహాడ్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు ముత్యాల రాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వచ్చి రాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధితులను ఓదార్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల నాయకులు తీగల దయాకర్, లింగాల రమేశ్‌రెడ్డి, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, చింత రవి, అనంతోజు కృష్ణమూర్తి, మేకపోతుల నర్సింహ, ఎల్లప్ప, గడ్డం రాజు, సోమరాజ్, కారుపోతుల యాదగిరి, రత్నాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మధు యాదవ్, బస్వ సోమనర్సయ్య, ఎల్లయ్య ఉన్నారు.

## 27న ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రైతు దీక్ష

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24: ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఈ నెల 27న డివిజన్ కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతు దీక్ష నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ జడ్పీటీసీ, జిల్లా నాయకుడు మారపాక రవి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తుల పేరిట కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని రైతు దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య హాజరవుతారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తాటికొండ సురేశ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కనకం గణేశ్, యూత్ అధ్యక్షుడు గుండె మల్లేశ్, గుర్రం చిట్టి బాబు, గాదె రాజు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, జనవరి 24 : జఫర్‌గఢ్‌లో బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం మండల స్థాయి పోటీల్లో జఫర్‌గఢ్ జట్టు విజేతగా నిలువగా రూ.15,116 నగదు, ట్రోఫీ, రన్నరప్‌గా నిలిచిన కోనాయిచలం క్రీడాకారులకు రూ.10,116 నగదు, ట్రోఫీని దాత బజ్జూరి మణికంఠ అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24 : జిల్లాలోని ప్రభుత్వ గురుకులాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో డీఎస్ వెంకన్న సూచించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్టేషన్ ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కే కృతమూర్తితో కలిసి ఆర్డీవో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతి, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6, 9 తరగతులు, ఖమ్మంలోని పరిగి ఎస్టీ గురుకులంలో 8వ తరగతి, గౌలిదొడ్డి అలుగునూరులోని గురుకులంలో 9వ తరగతి, రక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం వచ్చే నెల ఒకటి లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. వివరాలకు 9704 550 190, 3704 550 186 నంబర్లలో సంప్రదించాలని ఆర్డీవో సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★MEDICAL SHOP STAFF (Experienced.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB-Technicians (Exp.), OT-Technicians (Exp.)
Cont: Guardian Hospital, Wgl. 12 to 2 PM.
NTW-467

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

CHANGE OF NAME
I, MOSALI SURESH REDDY (New Name), R/o H.No. 1-7-1288, Advocates Colony, Road No.4, Hanamkonda Mdl, Hanumakonda District-506 001, T.G State, India, Have Changed my name from MOSALI SURESH (OLD NAME), To MOSALI SURESH REDDY (New Name) for all purposes.

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నర్మెట : ప్రజలను అడ్డుకుంటున్న పోలీసులు..

వెల్దండలో నిలదీస్తున్న గ్రామస్తులు

దేవరుప్పుల : పెదమడూరులో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

# నిరసనలు.. నిలదీతలు

- గందరగోళంగా గ్రామ సభలు
- జాబితాల్లో పేర్లు లేవని ప్రజల ఆందోళన
- అధికారులతో వాగ్వాదం
- పోలీసుల పహారాలో నిర్వహణ

స్టేషన్‌ఘన్‌పూర్ : సముద్రాల గ్రామంలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు

పాలకుర్తి : మల్లంపల్లి శివారు హట్యా తండా గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి/నర్మెట/తరిగొప్పుల/రఘునాథపల్లి/బచ్చన్నపేట/దేవరుప్పుల, జనవరి 24 : నిరసనలు, నిలదీతల నడుమ శుక్రవారం గ్రామసభలు జరిగాయి. లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేదని పలువురు అధికారులను నిలదీశారు. ప్రశ్నించే అవకాశం ఇవ్వకుండా పోలీసుల పహారాలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో గ్రామ సభలో అధికారులు జాబితా చదివి వినిపించే ప్రయత్నం చేశారు. కాగా, అందులో 427 పేర్లలో అధిక శాతం ఇండ్లు ఉన్నవారికే వచ్చాయని, వాటిని రద్దు చేసి రీ సర్వే చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేయగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మండల ప్రత్యేకాధికారి, డీపీవో స్వరూపారాణి రీ సర్వే చేస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దు మణిగింది. సముద్రాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో కూడా గ్రామస్తులు అధికారులతో గొడవకు దిగారు. శివునిపల్లి సభను బాలుర హైస్కూల్‌లో నిర్వహించడంతో విద్యార్థుల చదువుకు అంతరాయం ఏర్పడింది. కాగా, పాలకుర్తిలో ప్రజాపాలన గ్రామసభలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. ఆరు గ్యారెంటీలపై ప్రజలు నిలదీయడంతో చేసేదేమీ లేక అధికారులు ఉడాయించారు. మండలంలోని మల్లంపల్లి శివారు హత్యాతండాలో అధికారులను నిలదీశారు. వారి నోట మాట రాకపోవడంతో గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద తండా(బీ)లో తహసీల్దార్ పీ శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకే ప్రభుత్వ పథకాలు ఇస్తారా? అని ప్రశ్నించారు. కిష్టపురం తండా, రాఘవపురం, కోతులబాధ, చెన్నూరు, వల్మిడి, దుబ్బతండా ఎస్సీ గ్రామాల్లో కూడా గిరిజనులు నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, ఏడీఏ పర్శరామ్, ఏపీవో మంజుల, ఎంపీవో రవీందర్, డీటీ వేణుగోపాల్ పాల్గొన్నారు. నర్మెట మండల కేంద్రంతో పాటు వెల్దండలో గ్రామసభలను నిర్వహించారు. నర్మెటలో ఎంపీడీవో అరవింద్, వెల్దండలో తహసీల్దార్ కేవీ రామానుజ చారి పాల్గొన్నారు. నర్మెటలో అధికారులు సర్వే చేసిన పథకాల్లో తమ పేర్లు ఎందుకు లేవని ప్రజలు నిలదీశారు. వారి పక్షాన బీఆర్‌ఎస్ నాయకులు కొంపెల్లి సురేశ్, మహేందర్, పొన్నం బాలకృష్ణ అధికారులను ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. నర్మెట సీఐ అబ్బయ్య, సిబ్బంది, కాంగ్రెస్ నాయకుల పహారాలో గ్రామసభ జరిగింది. వెల్దండలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు రాలేదని అధికారులను ప్రజలు నిలదీశారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయి బాబా, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు కందకట్ల శ్రీధర్, గణేశ్ పాల్గొన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంతోపాటు వాచ్యాతండా, సోలిపూర్‌లో నిర్వహించిన గ్రామ సభలు రచ్చరచ్చగా మారాయి. అనర్హులకు జాబితాల్లో చోటు కల్పించారంటూ తరిగొప్పుల మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, మాజీ వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, వాచ్యాతండా మాజీ సర్పంచ్ భూక్య రవి, సోలిపురం మాజీ జడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్ రెడ్డి, మాజీ చేర్యాల డైరెక్టర్ వంగ రామరాజు, ఉద్యమనాయకులు సాయిల్ల రాజు వాదనకు దిగారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర్ చారి, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్, ఎంపీవో మాలతి, ఆర్ఐ రవేందర్, రంగు శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేందర్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం, వెల్ది గ్రామాల్లో అర్హుల పేర్లు లిస్టులో రాలేదని గ్రామసభల్లో ప్రజలు నిలదీశారు. బచ్చన్నపేటలో నిరసన మధ్య గ్రామసభలు ముగిశాయి. గోపాల్‌నగర్, లక్ష్మాపూర్, దబ్బగుంటపల్లి, నక్కవానిగూడెం, వీఎస్సార్ నగర్ గ్రామాల్లో సభలు జరుగగా ప్రజలు ఆందోళన చేశారు. గోపాల్‌నగర్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామారావునాయక్, ఎంపీడీవో మల్లికార్జున్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలంలోని పెదమడూరు, మన్‌పహాడ్, చౌడూరు, పడమటి తండా (డీ), లక్ష్మాతండా, లకావత్ తండా(తూర్పు), దుబ్బతండాలో నిలదీతల పర్వం కొనసాగింది. అర్హులు వందల్లో ఉంటే మంజూరీలు పదుల్లో ఉన్నాయని ప్రజలు మండిపడ్డారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

జనగామ చౌరస్తా, జనవరి 24 : కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులతో పాటు ఇంతకు ముందే పాస్ పుస్తకం కలిగి ఉండి రైతు భరోసా (రైతు బంధు)కు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ నెల 31లోపు ఏఈవోల వద్ద సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, రైతుల బ్యాంకు ఖాతా వివరాల్లో మార్పులు, చేర్పులు కూడా చేసుకోవచ్చని సూచించారు. గతంలో రైతుబంధు పొందిన వారు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## 'రిపబ్లిక్ డేలో అంబేద్కర్ ఫొటో ప్రదర్శించాలి'

జనగామ చౌరస్తా, జనవరి 24 : గణతంత్ర దినోత్సవంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను ప్రదర్శించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎస్ ఓఎస్‌డీ విద్యాసాగర్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లలో అంబేద్కర్ ఫొటో ప్రదర్శనకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సాధన సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## 28న ఆలయంలో దుకాణాల వేలం

చిల్పూరు, జనవరి 24 : చిల్పూరు గుట్ట బుగ్గులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 28న పలు దుకాణ సముదాయాల నిర్వహణకు వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న శుక్రవారం తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి, గండదీపం వద్ద నూనె సేకరణ, కొబ్బరి ముక్కల ప్రోగు, అంగడిలో పశువుల క్రయ విక్రయాలు, దుకాణ పన్నుల వసూలు, ఆలయ భూమి సాగుకు వేలం నిర్వహించనున్నట్లు వివరించారు.

జోగినపల్లి సంతోష్‌రావుతో బీఆర్‌ఎస్ నాయకులు

## మాజీ ఎంపీ జోగినపల్లిని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

జనగామ చౌరస్తా, జనవరి 24 : గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావును శుక్రవారం బీఆర్‌ఎస్ జనగామ జిల్లా నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, చెన్నూరి నవీన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ ఏర్పాటుకు రిలే నిరాహార దీక్షలు

జనగామ చౌరస్తా, జనవరి 24 : జనగామ పట్టణంలోని బాణాపురం బైపాస్ రోడ్డు వద్ద ప్రజల సౌకర్యార్థం అండర్ పాస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తొలిరోజు దీక్షలకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ బాణాపురంతో పాటు ఈ మార్గంలో ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించినా స్పందించడం లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, బూడిద గోపి, చందు నాయక్, సుంచు విజేందర్, అజారుద్దీన్, లింగం, శ్రావణ్, బీరయ్య, ప్రశాంత్, మహేందర్, అంజమ్మ, సుగుణ, లక్ష్మి, అన్నపూర్ణ, విజయ, రమేశ్, శోభ, శిరీష, యేసు, సుమన్, వసంత, నీలిమ, మమత, అనిత, ఉపేంద్ర, పద్మ, రజిత పాల్గొన్నారు.

## దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలి

జఫర్‌గఢ్ : ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామరూరల్/ పాలకుర్తి/ స్టేషన్‌ఘన్‌పూర్ /జఫర్‌గఢ్, జనవరి 24 : ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన అభ్యంతరాల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల్లో జరుగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల్లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పిదాలకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలన్నారు. ఆపరేటర్లు నిబద్ధతతో పని చేయాలన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాస రచన, ఉపన్యాస పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో మాధురీషా, ఎంపీడీవో హరికృష్ణ, ఎంపీవో సంపత్‌కుమార్, తహసీల్దార్ హుస్సేన్, ఎంఈవో రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, పాలకుర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుల డేటా ఎంట్రీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేశ్‌కుమార్ తనిఖీ చేశారు.ఆయన వెంట ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, ఏపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శులు మహేశ్, జయశ్రీ, శ్రీకాంత్, యుగేందర్, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, అనిల్, మహేందర్, మాధవ్ ఉన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయశ్రీ, తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, ఈజీఎస్ ఏపీవో ప్రేమయ్య, గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లోని ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్ వేర్వేరుగా తనిఖీ చేశారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆపరేటర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్య, పంచాయత్ రాజ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు పలకల పంపిణీ

పిల్లలకు పలకలు పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ అనిత

జనగామ చౌరస్తా, జనవరి 24 : జనగామ ఒకటో వార్డు అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పది మంది చిన్నారులకు పలకలు(స్లేట్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ జీ అనిత మాట్లాడుతూ ప్రీ స్కూల్ విద్యార్థి బీ వర్ణిక పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నారులకు పలకలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా లక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిల్పూరు పోలీస్ స్టేషన్ తనిఖీ

చిల్పూరు, జనవరి 24 : చిల్పూరు పోలీస్ స్టేషన్‌ను జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. అనంతరం తీగలతండాలో గ్రామసభను సందర్శించారు. కార్యక్రమంలో ఎస్సై సిరిపురం నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంతో మెరుగైన ఆరోగ్యం

జనగామ చౌరస్తా, జనవరి 24 : రక్తదానంతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జనగామ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఏ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ లక్ష్మీబాయి సకారామ్ షిండే 75వ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా 88 యూనిట్ల రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా బాలకృష్ణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రక్తనిధి అధికారి డాక్టర్ పీ కరుణాకర్‌రాజు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జే బాలాజీ, డాక్టర్ పేర్వారం దివ్య, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి కన్న పరశురాములు, కెమిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు దేవరాజ్, కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు

జఫర్‌గఢ్, జనవరి 24 : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బీ రామ్‌చరణ్ తెలిపారు. వర్ధన్నపేట మండలం రామవరానికి చెందిన కుక్కల పరుశురాములు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అసభ్య పదజాలంతో దూషిస్తూ వీడియో తీసి, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. ప్రజాప్రతినిధి మనోభావాలను దెబ్బతీసిన పరుశురాములపై సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్సై కేసు నమోదు చేశారు. ఈ మేరకు వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు అతడిని రిమాండ్‌కు తరలించారు. ఇతర వ్యక్తుల మనోభావాలు, ఆత్మ గౌరవం దెబ్బతీసేలా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

చిల్పూరు : విద్యార్థికి బహుమతి అందజేస్తున్న తహసీల్దార్ సరస్వతి

## విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

చిల్పూరు/బచ్చన్నపేట,జనవరి 24 : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిల్పూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీల్లో చిల్పూరు జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన రుచిత మొదటి, కేజీబీవీకి చెందిన భవ్య రెండో స్థానంలో నిలువడంతో తహసీల్దార్ సరస్వతి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో దాసరి గోవర్ధన్, హెచ్ఎం శ్రీనివాస్, కన్నయ్య పాల్గొన్నారు. అలాగే, బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల విద్యార్థులకు కూడా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# ప్రజాసేవలో భాగస్వాములు కావాలి

- ఐదేళ్లుగా మున్సిపల్ అభివృద్ధి భేష్
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

జనగామ, జనవరి 24 (నమస్తే తెలంగాణ) : పదవీ కాలం ముగిసినా ప్రజాసేవలో భాగస్వాములు కావాలని, నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషిచేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ మున్సిపల్ కౌన్సిల్ ఐదేళ్ల పాలన గడువు ముగించుకున్న సందర్భంగా శుక్రవారం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఐదేళ్లుగా నిరంతరం కృషి చేశారన్నారు. పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవ చేసిన వారికి గుర్తింపు లభించి తగిన పదవులు వరిస్తాయన్నారు. రాబోయే కాలంలో ప్రజాసేవలో ఉంటూ మరెన్నో పదవులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కౌన్సిలర్లను ఎమ్మెల్యే పల్లా ఘనంగా సత్కరించారు. కాగా, చైర్పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 14 ఎజెండా అంశాలు సహా 8 టేబుల్ ఎజెండాలను కౌన్సిల్ ఆమోదించింది. అనంతరం బీజేపీ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, కౌన్సిలర్లు జక్కుల అనిత, గుర్రం భూలక్ష్మి, బండ పద్మ, సురేశ్‌రెడ్డి, రాంచందర్, పేర్ని స్వరూప మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో తమ వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తిగా చేయలేకపోయామని వాపోయారు. కాగా, ప్రజలకు సేవ చేయలేనప్పుడు సన్మానాలు, సత్కారాలకు అర్హత లేనందుకు తాను సమావేశాన్ని బహిష్కరించినట్లు 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొడకండ్ల, జనవరి 24 : మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన దండెంపల్లి స్వరూప ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ బాధ్యులు పరామర్శించారు. సొసైటీ ఉపాధ్యక్షురాలు నర్మెట మమత రాణీ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షుడు షేక్ అక్బర్, ప్రధాన కార్యదర్శి చిలుసాని రవి, చెరుకు సంధ్యారాణి, ఎరుకలి రాజు, మేడుదల అశోక్, అరుణ్, గోపాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత

రఘునాథపల్లి, జనవరి 25 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ మండల అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్, కరివికొండ ప్రదీప్, కోళ్ల రాజు, శంకర్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బాలికలకు విద్యతోనే సమాజాభివృద్ధి

**కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ చౌరస్తా : బాలబాలికలతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్

జనగామ చౌరస్తా, జనవరి 24 : బాలికలకు విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మహిళా, శిశు, దివ్యాంగ, వయో వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 'జాతీయ బాలికల దినోత్సవం' (బేటీ బచావో, బేటీ పడావో) పదేళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్, విశిష్టఅతిథిగా వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. భ్రూణ హత్యల నిర్మూలన, పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించడానికి పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్ అమల్లో ఉందన్నారు. పని ప్రదేశాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తల్లిదండ్రులు బాలబాలికలను సమానంగా చూడాలని సూచించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు ఎవరెస్ట్ శిఖరాలను సైతం అధిరోహిస్తున్నారన్నారు. అనంతరం వ్యాస రచన, ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్, డీఆర్డీవో వసంత, డీఈవో రమేశ్, కలెక్టరేట్ ఏవో మన్సూరి, జీసీడీవో గౌసియా బేగం, సీడీపీవోలు రమాదేవి, సత్యవతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

**పలు పాఠశాలల్లో..**

స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/దేవరుప్పుల : స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్లు జడ్పీ హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం పరమేశ్వరి అధ్యక్షతన విద్యార్థినులకు ఆటలు, రంగోళి, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. లలితాకుమారి, దేవీందర్ కౌర్, కొల్లూరు ప్రకాశం, కే రంజిత్ కుమార్, సోమరాజు, వెంకటేశ్, శ్రీనివాస్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలం కోమల్ల ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ 2,3 సెంటర్లలో బాలికల దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం జాన్ సుందర్‌రావు, ఉపాధ్యాయులు మాధవి, పుష్ప, అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్లు ఫాతిమా బేగం, సుప్రియ, ఆయా స్వప్న పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం పడమటి తండా(డీ) అంగన్‌వాడీ కేంద్రంలో ఆడపిల్లలు ఉన్న తల్లులను సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గండిపల్లి రామతార, ఆయా జాటోత్ విజయ పాల్గొన్నారు.